


# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,20 జూన్ 2025

8 పేజీలు


## సచివాలయ ఉద్యోగుల బదిలీలపై

# కలెక్టర్ సమీక్ష



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తి హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందుకు సంబంధించి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న వారి బదిలీలను కాకినాడ,ఏలూరు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగు తోందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్‌సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ,గతఐదు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేయుచున్న సచివాలయ ఉద్యోగాలను బదలీ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16 వ తేదీన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్‌లు, మండల అభివృద్ధి అధికారులు వారి ఆధీనం లో పని చేస్తున్న సిబ్బంది వివరాలు హేతు బద్ధత కలిగి ఉండేలా ఆన్లైన్‌లో నమోదు చేసు కోవాలని సూచించారు. ఇందులో భాగంగా వారి వద్ద పనిచేసే సిబ్బంది వివరాలుఆన్లైన్‌లో నమోదు చేసుకోవడం జరిగిందని,వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి నిర్ధారణ చేయాల న్నారు. కార్యదర్శుల బదిలీలు మరియు నియామకాలకు సంబంధించిన సూత్రాలు మరియు విధానాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు. 2025 మే 31 నాటికి గ్రామ / వార్డ్ సచివాలయంలో 5 సంవత్సరాలు నిరంతరం పనిచేసిన సిబ్బందినీ తప్పనిసరిగా బదిలీ చేస్తారన్నారు. గ్రామ/వార్డు సచివాలయంలో 5 సంవత్సరాలు పనిచేస్తున్న వారే కాకుండా చేసిన ఇతర సిబ్బంది కూడా వ్యక్తిగత అభ్యర్ధనపై

- తరువాయి 2లో..

## ఉప్పాడలో చేనేత రంగం అభివృద్ధికి నిధులు

# మంజూరు చేయాలి

**– కేంద్రమంత్రికి లేఖ రాసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్:** పిఠాపురం నియోజకవర్గం, ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడం తో పాటు కార్మికుల జీవనోపాధిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంనుమంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కోరారు. ఈమేరకు ఆయన గురువారం కేంద్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు, హ్యాండ్ లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్ కు విడివిడిగా లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను మంజూరు చేసి దీని ద్వారా రూ. 15 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఈపథకం అమలై నిధులు మంజూరు అయితే ఉప్పాడ గ్రామంలో సుమారు 671చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరడంతోపాటు, చేనేత కార్మికులు తమ ఉత్పత్తుల మార్కెటింగ్ పరిధి పెంపొందించుకోవడం, కాలానుగుణం గా తమఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికరించుకునేం దుకు అవకాశం కలుగుతుందని తద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో విప్లవాత్మకంగా మార్పులు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులు 12 కోట్లను త్వరితగతిన ఆమోదించి, తొలి వాయిదాగా 3.5 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు మంజూరుకోసం త్వరలోనే ఢిల్లీలో కేంద్రమంత్రి, సంబంధిత అధికారులు స్వయంగా కలిసిఒత్తిడితెస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## నిరుపేదల బతుకుల్లో

# ఆశాదీపం ముఖ్యమంత్రి సహాయ నిధి

**– రూ.22.12 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో, ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదల కుటుంబాలకు ఆసరాగా నిలిచి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌అన్నారు. రామచంద్రపురం నియోజ వర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారిని ఆదుకునేందుకు మంజూరైన రూ.22.12 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఇతర నాయకుల సమక్షంలో 20 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## ఏజెన్సీలో అక్రమ మైనింగ్‌లపై

# చర్యలు తీసుకోవాలి..



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను గురువారం తెలియజేశారు. గనులు, భూగర్భ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్‌కి ఈమేరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు చేసిందని తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో అనేక అక్రమ మైనింగ్‌లు కొనసాగుతున్నాయని, వాటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గనులు మరియు భూగర్భశాఖ కమిషనరేట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేసినట్టు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక ఆదివాసులను ఆసరాగా చేసుకొని ఆదివాసులను బినామీగా వాడుకుంటూ తప్పుడు లైసెన్స్ పొంది మైనింగ్ నిర్వహిస్తున్నారు అని ఆయన

- తరువాయి 2లో..

# అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కోనసీమ డెల్టా రైతాంగానికి మేలు జాతి వరి వంగడాలు, సాగుకు పుష్కలంగా సాగునీరు అందిస్తూ ఎటువంటి అసౌకర్యంలేకుండా డ్రైనేజీ, జలవనరులు, వ్యవసాయశాఖల అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు డ్రైనేజీ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వ హించి ఖరీఫ్ సన్నద్ధత నారుమళ్లు ఏర్పాటు సాగునీరుసరఫరాఅంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే, పంట నిలబడీ ఉండే 1318వరి వంగడాలను అందిస్తూ సాగును లాభ దాయకంగా మార్చాలని ఆదేశించారు. జలవనరుల ఇంజనీర్లు నారుమళ్లు శ్రీ వరి సాగుకు కాలువల చిట్టచివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా సాగు నీరు సరఫరా చేసి రైతాంగానికి అండగా భరోసాగా నిలవాలన్నారు. డ్రైనేజీ ఇంజనీర్లు రైతులు తమ పంట సాగు క్షేత్రాలలో మురికి నీటి నిల్వ లేకుండా చర్యలు గైకొనాలని ఆదేశించారు. అభ్యుదయ రైతుల సహ కారంతో నరేగా అనుసం ధానంతో ఏటి కాలువలు డ్రైనేజీ గట్లపై సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో కూరగాయల సాగును ప్రోత్సహించాల న్నారు. ప్రకృతి సేంద్రియ విధానాలపై రైతాంగం దృష్టి సారించేలా అధికారులు

- తరువాయి 2లో..

# ఆరోగ్యం,ఆధ్యాత్మిక చైతన్యానికి యోగా మార్గదర్శకం



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** యోగా ఆరోగ్యం, ఆధ్యాత్మిక చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు.గురువారం స్థానిక కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణమునందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సిబ్బంది, వైద్యులతో, ప్రజలు, విద్యార్థులతోయోగాసనాలు వేశారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను జీవన శైలిలో భాగంగా చేసుకోవాలన్నారు. ఒత్తిడి అధిగమించేందుకు యోగా దోహదం చేస్తుందన్నారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకొంటే శారీరక, మానసిక ఆరోగ్యపరమైన జీవనశైలి సాధ్యమవుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత నెల రోజులుగా జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ యోగాపై అవగాహన కల్పించడానికి నిర్వహించు కార్యక్రమాలలో మాస్టర్ ట్రైనర్‌లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. సచివాలయం స్థాయిలో కూడా ట్రైనర్ల ను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా సచివాలయ పరిధిలోని వారిని రిజిస్ట్రేషన్ చేసి మూడు దశలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది ఒక్క రోజులో చేసి వెళ్ళే కార్యక్రమం కాదని, ఒక అలవాటుగా చేసుకొని నిరంతరం అభ్యసించేలా చేస్తున్నామన్నారు .ప్రపంచ ప్రజలకు యోగా అనేది ఒక ప్రాచీనమైన శారీరక వ్యాయామము మాత్రమే కాకుండా మానసిక ఉత్తేజాన్ని కలిగించే కార్యక్రమంగా సందేశాన్ని అందించాలన్నారు. రోజువారీ యోగా అభ్యాసం ఆరోగ్యకరమైన జీవన శైలికి ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి యోగాను పాటించాల్సి ఉందన్నారు. కిమ్స్ వైద్య సంస్థల ఫౌండర్ మరియు చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నామనీ, గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోందనీ, ఇది మన భారతీయులందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా ఒక భూమిఒక ఆరోగ్యం అనే ఇతివృత్తంతో జరుపుకోబోతున్నా మని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అమ్మడ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తాసిల్దార్ అశోక్‌కుమార్,కలెక్టరేట్‌పరిపాలనాధికారి కే.కాశీవిశ్వేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల బదిలీలపై కలెక్టర్ సమీక్ష

మొదటిపేజి తరువాయి

బదిలీకి అర్హులు అని పేర్కొన్నారు. స్థానికులను స్థానిక మండలంలో నియమించకూడదనే నిబంధన ఉన్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన అధికారులు ( పిఆర్,ఆర్అండ్‌బి రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల హెచ్ఓడిల ద్వారా ,అదే విధంగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమిషనర్‌లు వద్ద గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి సర్వీస్ వివరాలను సేకరించి, ఎటువంటి తప్పులు దొర్లకుండా ఆన్లైన్ మాడ్యూల్‌లో అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. సిబ్బంది బదిలీ ప్రక్రియ లో హేతుబద్ధీకరణ ప్రకారం ఆయా శాఖలకు, కె పురపాలక సంఘాలకి మంజూరు చేయబడిన పోస్టులకు వ్యతిరేకంగా స్పష్టమైన ఖాళీలను చూపాల్సి ఉంటుందని తెలియ చేశారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్/ జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ ధికారి వి.శాంతామణి,డివిజనల్ అభివృద్ధి అధికారులు. పివీణాదేవి ఏ స్లీవారెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మహమ్మద్ అలీ,డిటి పద్మావతిలు పాల్గొన్నారు

## నిరుపేదల బతుకుల్లో ఆశాదీపం ముఖ్యమంత్రి సహాయ నిధి

మొదటిపేజి తరువాయి

సమాజంలోని పేదలను, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అనారోగ్యం పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణం నిధులు మంజూరు చేయించి, మంచి వైద్య సహాయం అందించి వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా సీఎం చంద్రబాబు నాయుడు అండగా ఉండి ఆదుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కోటి రూపాయలుకు పైగా లబ్ధిదారులకు చెక్కులు అందించామని వెల్లడించారు.ప్రభుత్వ పరంగానే కాకుండా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా,అలాగే వ్యక్తిగతంగా కష్టాల్లో,బాధల్లో, అనారోగ్య సమస్యలతోఉన్నవారికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సుభాష్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు.

ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులపాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి



ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాడ పిడి ఏ.చైత్రవర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. యోగ జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియంవద, రూరల్ ఎంపీడీవో, ఆయుష్ శాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలి..

మొదటిపేజి తరువాయి

తెలియజేశారు. పేస చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ ఆమోదం మేరకు ఆదివాసీ సొసైటీ తో మైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు మైనింగ్ నిర్వహించటానికి అనర్హులు పేర్కున్నారు. కానీ తప్పుడు గ్రామసభ తీర్మానాలు చేస్తూ స్థానిక రెవిన్యూ అధికారులను మచ్చిక చేసుకొని ఎన్ఓసిలు పొంది గనులు మరియు భూగర్భ శాఖ నుండి తప్పుడు పద్ధతిలో లైసెన్స్ తీసుకొని కోట్లాది రూపాయల మైనింగ్ చేసి, ఏజెన్సీ ప్రాంతం నుండి సరుకు తరలిస్తున్నారన్నారు. ఈ అక్రమ మైనింగ్ మాఫియా చెప్పు చేతుల్లో ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులు ఉండటం సిగ్గుచేటు అని విమర్శించారు. ఒక మైనింగ్ నిర్వహించాలంటే ముందస్తుగా గ్రామసభ తీర్మానం చేసి ఆదివాసులకు సొసైటీ ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచి మైనింగ్ తవ్వకాలు నిర్వహించాలి. అదేవిధంగా పీసా చట్టం నిబంధనల ప్రకారం సొసైటీకి మైనింగ్ క్రయవిక్రయాలలోని జరిగే లావాదేవుల అనుసారం కొంత సొమ్మును చెల్లించాలి అంతేకాకుండా సమతా జడ్జిమెంట్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోని నిర్వహించే ప్రతి మైనింగ్ నిర్వాహకులు స్థానిక గ్రామ అభివృద్ధికి 20% నిధులు కేటాయించాలి కానీ రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతంలో అటువంటి చర్యలు ఏవి తీసుకోబడటం లేదు. మైనింగ్ తవ్వకాలకు పర్యావరణ అనుమతులు, కాలుష్య అనుమతులు, మైనింగ్ నిర్వహించే ప్రాంతంలోని చుట్టుపక్కల రైతుల అభిప్రాయ సేకరణ, అనుమతి తప్పనిసరిగా జరగాలి. అయితే రంపచోడవరం ఏరియాలో పలు ప్రాంతాల్లో నిర్వహించే క్వారీలు ఇతర మైనింగ్ తవ్వకాలలో అన్ని అవక తవకలే జరుగుతున్నాయి. స్థానిక ఆదివా లైన కొంతమందిని గిరిజనయేతరులు మచ్చిక చేసుకుని వారికి ఎంతో కొంత డబ్బులు ఆశ చూపి అక్రమ మైనింగులకు ఆదివాసులు అడ్డు తగలకుండా చూసుకుంటు మైనింగ్ నిర్వహిస్తున్నారు. అంతేకాక మైనింగ్‌కి ప్రత్యేకమైన అకౌంటబిలిటీ ఉండాలి ప్రతి సంవత్సరం వాటికి ఆడిట్ జరగాలి కానీ రంపచోడవరంఏజెన్సీలో కొనసాగుతున్న మైనింగ్లలో అసలు ఎటువంటి ఆడిట్లు జరగటం లేదు, లావాదేవీలు నిధుల ప్రకారం జరగటం లేదు. కోట్లాది రూపాయల మైనింగ్ను ఇటు ఆదివాసులకు , అలాగే ప్రభుత్వాలకు అందకుండా నిధుల దుర్వినియోగం జరుగుతుంది. ప్రభుత్వాలకు టాక్స్ను కట్టకుండా మైనింగ్ తరలించడం చట్ట విరుద్ధం . బినామీల పేరుతో తప్పుడు మార్గంలో మైనింగ్ నడుపుతున్న వారందరిపై మరియు సహకరిస్తున్నటువంటి స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని గనులు మరియు భూగర్భ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ వారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై స్పందించిన కమిషనర్ తక్షణమే విచారణ జరిపి చర్యలు చేపడతామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

మొదటిపేజి తరువాయి

ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. మండలాలవారీగా ఖరీఫ్ సాగులో ఉన్న ఇబ్బందులపై అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పరిష్కారం కాని పెద్ద తరహా ఫిర్యాదులను జిల్లా స్థాయికి తీసుకురావాలన్నారు. జూలై 15 నాటికి గోదావరి వరదకు సంబంధించి చేపట్టిన మరమ్మతు పనులను పూర్తిచేయడంతోపాటు వరద సహాయక చర్యలకు సమాయత్తం కావాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో సేంద్రీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, ఆ దిశగా ప్రకృతి సేంద్రియ వ్యవసాయ సాగును ప్రోత్సహిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నారు. కాలువలలో డ్రైనేజీలలో గుర్రపు డెక్క తదితర పూడిక తీత పనులను వేగవంతం చేస్తూ రైతులకు సాగులో అన్ని విధాల తోడ్పాటు నందించి అండగా నిలవాలన్నారు.

మండలాలు వారిగా సాగునీటి సరఫరా పై ఆరా తీశారు. రైతాంగానికి వ్యవసాయ యాంత్రీకరణ, శ్రీవరి సాగు విధానాల ద్వారా ద్వారాపెట్టుబడి ఖర్చులను తగ్గించి దిగుబడులను పెంచాలన్నారు.నారుమళ్లు వేసి జూలై మొదటి వారం నుండి వరి నాట్లు పడేలా రైతాంగాన్ని ప్రోత్సహిం చాలన్నారు. గోదావరి ఏటిగట్లు బలహీనంగా ఉన్నచోట్ల బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో గోదావరి హెడ్ వర్క్స్ ఈఈ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు,జల వనరులశాఖ డిఈ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ విభాగంఈఈ ఎం.వి. కిషోర్, ఆర్అండ్‌బి ఈఈ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమే



- కేంద్ర కార్మిక సంఘాలు
- నిరుద్యోగం, అకాల మరణాలు పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా ?
- కార్మికులందరికి 26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మికసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏపీఎంఎస్ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, 139 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 10 గంటల పనివిధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరం 12 లక్షల 50వేల మంది కార్మికుల ఉద్యోగాలు పోయి నిరుద్యోగం రాష్ట్రంలో తాండవిస్తుందని హెచ్చరించారు. ఇందుకు వ్యతిరేకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులందరూ కార్మికులతో కలిసి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. మహిళలకు పగటిపూటే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం, శ్రామిక మహిళలను రాత్రివేళల్లో పనిచేయించడాన్నీ మనుకోవాలన్నారు. అనేక శాస్త్రీయ పరిశోధనలు అధిక పనిగంటలుకార్మికులపాలిట యమపాశాల ని ఘోషిస్తున్నా చంద్రబాబు చెవికి ఎక్కడంలేదని, పారిశ్రామిక మిత్రుల ప్రయోజనాలే కూటమి పెద్దలకు ముఖ్యమని విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించలేదని, తక్షణం సలహా మండలిని నియమించి ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలు నిర్ణయించి రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగులేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు నిలుపుదలచేయకపోతే కార్మికఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి నేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్,జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టీ.రాజా, అజయ్ కుమార్, నక్కా గంగాధర్, నాగేశ్వరరావు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రఘువులు, గోపాలకృష్ణ, రాము, ఏఐటీయూసీ నాయకులు కె.వి.రామయ్య, బంగారు రాజేష్,సత్యనారాయణ, కె.సత్య నారాయణ, ఏఐసీసీటీయూ నాయకులు గుబ్బలనాగేశ్వరరావు, ఐఎన్టీయుసి నాయకులు బషీర్, వి.సాయి,వి.రమణ, సుదీప్, శంకర్ పాల్గొన్నారు.

# ఎం.వెంకట సుదర్శన్‌కు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.వెంకట సుదర్శన్ సిద్ధాంత వ్యాసం 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇంటెలిజెంట్ కంట్రోలర్ బేస్డ్ సాఫ్ట్ స్విచ్చింగ్ ఇంటర్‌లీవ్డ్ హై గెయిన్ నాన్ ఐసోలేటెడ్ డిసి-డిసి కన్వర్టర్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. ఎం.వెంకట సుదర్శన్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా. సిహెచ్.సాయి బాబు మరియు విశాఖపట్నంలోని రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. ఎస్.సత్య నారాయణ ఆధ్వర్య పర్యవేక్షణలోసమర్పించారు.

# యోగా దినోత్సవ సన్నద్ధతపై జిల్లాల వారీగా సమీక్ష



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 21వ తేదీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులతో అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నద్ధతపై జిల్లాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా నమోదు చేసిన వేదికలలో కనీసం ఒక్కొ క్క వేదికలో 200 మంది పాల్గొనే విధంగా కామన్ యోగ ప్రోటోకాల్ నిర్వ హించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు గావించాలన్నారు. ఇప్పటికే యోగ పోటీలు ఆన్లైన్ సర్టిఫికేషన్ జారీ, జనాభా విద్యార్థులు నమోదు ప్రక్రియలు పూర్తి చేసి ఇతివృత్త ఆధారిత యోగా ప్రక్రియలను సమర్థవంతంగా కొనసాగుతున్నాయని,ఈ నెల 21న అత్యంత వైభవోపేతంగా యోగ విశిష్టతను ప్రపంచానికి చాటేలా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాలని ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లపై దృష్టి కేంద్రీకరించి జనాభా సమీకరణ వేదిక నిర్వహణ ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలన్నారు. వేదికల వద్ద ఇన్చార్జిలను సూపర్వైజర్లను నియమించాలని జిల్లాస్థాయిలో స్థానిక కిమ్స్ వైద్యశాల నందు సుమారు 5000 మందితో కామన్ యోగ ప్రోటోకాల్ యోగాసనాలు వేయించాలన్నారు. యోగాసనాలు ప్రక్రియ ఆద్యంతం వీడియో చిత్రీకరించి వేదికల వద్దనున్న ఇన్చార్జిలకు అందించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతీ మాట్లాడుతూ డిమానిస్ట్రేషన్ ప్రక్రియ అనుసరించి అందరూ సజావుగా యోగాసనాలు వేసేలా మాస్టర్ ట్రైనీలు కృషి చేయాలన్నారు. విశాఖపట్నం నందు దేశ ప్రధానమంత్రి పాల్గొని రాష్ట్రస్థాయి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసార వీక్షణ కొరకు జిల్లాస్థాయి వేదిక వద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, డిఎల్‌డివో రాజేశ్వరరావు, డీఈవో షేక్ సలీం భాష, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 250 లీటర్లు సారా పట్టివేత



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విశాఖపట్నం ఆదేశాలు మేరకు రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది దేవీపట్నం మండలం పోచమ్మ గండి గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమంగా నాటు సారా కలిగిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి 250 లీటర్ల నాటు సారా ను స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. అలాగే ఎస్.రామన్నపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి నాటుసారా వలన కలుగు దుష్పరిణామాల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా నాటసారాయి తయారుచేసిన అమ్మిన లేదా సారాయి సంబంధిత నేరములకు పాల్పడిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి బైండోవర్ చేయించి ఒకవేళ మరల పట్టుబడిన యెడల తాసిల్దారు ఎదుట హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని, అయినను మరల నేరములకు పాల్పడిన యెడల పిడి యాక్ట్‌ను ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ ఉండే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఎవరివద్దనైనా నాటుసారా సంబంధిత సమాచారం ఉన్న యెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.

## విద్యార్థులకు చల్లా పారితోషకం



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** పదో తరగతి, ఇంటర్‌లో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులకు ది అర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ చల్లా శంకరరావు గారు అందించే పది వేల రూపాయల పారితోషకం ధవళేశ్వరంకు చెందిన పితాని ప్రణీత సాయిశ్రీ 591/600 సాధించినందుకు రాజమహేంద్రవరం నగర శాసన సభ్యులు శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఆర్యపురం బ్యాంక్ లో అందజేశారు, ఇదే ఉత్సాహంతో భవిష్యత్తు లో మంచి ఫలితాలు సాధించి ఐ ఏ ఎస్, ఐ పి ఎస్, డాక్టర్, ఇంజనీర్, జడ్జి లు గా ఉన్నత స్థాయిలో చేరుకుని మన నగరానికి మంచి పేరు తేవాలని శ్రీనివాస్ సూచించారు, చైర్మన్ శ్రీ చల్లా శంకరరావు మాట్లాడుతూ బ్యాంక్ చెల్లించే గౌరవ వేతనం ఐదు లక్షల పదమూడు వేల రూపాయలు నలభై ఎనిమిది మంది విద్యార్థులకు అందజేస్తున్నాననీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్, డైరెక్టర్లు యర్రమోతు ధర్మరాజు, కప్పల సూర్య ప్రకాష్, పిల్లి శ్యామ్, పెదకాపు, పడాల శ్రీనివాస్, యేళ్ళ వెంకటరావు, బుడ్డిగ రవి, యనమల రంగబాబు, రామక్రిష్ణ, నిలపాల సత్యనారాయణ (పండు) బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కరుటూరి వీర్రాజు పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు కరుటూరి వీర్రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట మండలం కొత్తూరు శివారు ఆయన రైస్ మిల్లు లో ఆయన సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తోట నరసింహం , తోట రాంజీ లు ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్య లో ఫోన్ లో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ నాకు శుభాకాంక్షలు తెలిపిన నరసింహంకి, రాంజీకి కృతజ్ఞతలు తెలిపారు.

# "అకిరా మియావాకి " తోటల పెంపకాన్నీ విస్తృత పరచాలి

**–కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : రాబోయే వర్షాకాలంలో జిల్లాలో మొక్కలు నాటుటకు అనువైన పరిస్థితులు నేపథ్యంలో "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం ద్వారా దట్టమైన అడవులు పెంచడానికి విస్తృత ప్రచారం కల్పించి, జిల్లాలో ఈ పథకం విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ "అకిరా మియావాకీ" విధానం ద్వారా జిల్లా లోని అన్ని మండలాలలో గుర్తించిన ప్రదేశాలలో మొక్కలు పెంచుటకు గత సంవత్సరం సెప్టెంబరు నెలలో మొదలు పెట్టడం జరిగినదనీ కలెక్టర్ తెలియ చేశారు. కనీసం 25 సెంట్లు స్థలంలో 2700 మొక్కలు పెంచడానికి రూ.4.82 లక్షల అంచనాలతో పనులు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. "అకిరా మియావాకీ" నేపథ్యం ను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రస్తావిస్తూ, జపాన్ కు చెందిన అకిరా మియావాకీ 1970 ప్రాంతంలో ఆదేశంలోని బంజరు బీడు భూముల్లో పచ్చదనం విస్తృత స్థాయిలో పెంపోందించేందుకు ఈ విధానాన్ని తొలిసారిగా ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామల్లో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను నిర్దిష్ట విధానాంలో పెంచితే దట్టమైన అడవులుగా ఎదుగుతాయని అకిరా మియావాకీ ఆనాడు ప్రతి పాదించడం జరిగిందని, విశేషమైన ఫలితాలు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ఈ ప్రతిపాదనని తీసుకుని రావడం జరిగిందనీ కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వివిధ మండలాలలో 36 ప్రదేశాలలో 36 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 13 చోట్ల పనులు ప్రారంభించి ఇప్పటి వరకు 6 ప్రదేశాలలో రాజమహేంద్రవరం (రూరల్), గోకవరం, సీతానగరం, తాళ్ళపూడి, కోరుకొండ, నల్లజర్ల,మండలాలలో ఒక్కొక్కటి చొప్పున "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం జరిగినదన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 23 న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో, మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన "అకిరా మియావాకి" మొక్కల ఎదుగుదల సంతృప్తి చెందేలా ఉన్నట్లు ఆమె తెలిపారు. గ్రామ పంచాయితీ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో గ్రామాలలో ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసి దట్టమైన అడవులు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యానికి సహరించవలసినదిగా జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి కోరియున్నారు. ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రక్రియ లో "అకిరా మియావాకి" ప్రభావాన్ని వివరించడం, మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం కింద ఒక కుటుంబానికి మూడు సంవత్సరాల పాటు జీవనోపాధి కల్పన అందించడం జరుగుతోందని కలెక్టర్ ప్రశాంతి వెల్లడించారు.

**–"అకిరా మియావాకి" పెంచే విధానం:**అకిరా మియావాకీ విధానంలో ముందుగా ఎంచుకున్న ప్రదేశంలో 2 అడుగుల లోతు వరకు దున్ని భూమిని సిద్ధం చేసుకోవాలి. అందులో కొబ్బరి పీచు వర్మీ కంపోస్టు, ఆవుపేడ, మూత్రం కలిపి బాగా తిరగ గోట్టాలి. మొక్కకు మొక్కకు అర అడుగు దూరంలో ఒకటిన్నర నుండి రెండు అడుగుల ఎత్తుగల మొక్కలు నాటడం జరుగుతుంది. ఏడు నెలలు పూర్తి అయ్యే సరికి మొక్కలు సుమారు 4 నుండి5 అడుగులు ఎత్తు పెరుగుతాయి. వరిపొట్టు గడ్డిని పరిచి బిందు సేద్యం ద్వారా నీరు సమృద్ధిగా అందిస్తూ కనీసం రెండేళ్ళ పర్య వేక్షిస్తే దట్టమైన అడవి ఏర్పాడుతుందన్నారు. ఇందులో గానుగ, చింత, ఉసిరి, సీతాఫలం, వేప, నేరేడు, జామ, పనస, రావి, మొదలగు 26 రకాల మొక్కలను నాటుకోవచ్చుఅని తెలియచేశారు.

# 'ఎన్‌కౌంటర్' మృతదేహాలను కుటుంబీకులకు అప్పగిస్తాం!






**– డిఎస్పీ సాయి ప్రశాంత్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులు సంఘటనలు మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులు అప్పగిస్తామని రంపచోడవరం డిఎస్పి జి సాయి ప్రశాంత్ తెలిపారు. రంపచోడవరం మండలం కింటుకూరు అటవీ ప్రాంతంలో నిన్న జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టు నేతలు మరణించిన విషయం విధితమే. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్సులో మావోయిస్టు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకొచ్చారు. మృతదేహాలు చూసేందుకు మావోయిస్టు నేతలకు చెందిన వారి కుటుంబ సభ్యులు పలువురు రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే తొలిత మృతదేహాలు చూసేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఆసుపత్రి వద్ద మావోలు బంధువులు ఆందోళనకు దిగారు. మృతదేహాలను చూసేందుకు మార్చురీ వద్దకు పంపాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అయితే ఉన్నతాధికారులు నుండి ఆదేశాలు వస్తే మృతదేహాలను చూసేందుకు అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పడంతో మృతుల బంధువులు ఆందోళనకు దిగారు. రంపచోడవరం సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వారికి సర్ది చెప్పడానికి ప్రయత్నించి పోస్టుమార్టం పూర్తయ్యాక మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సాయి ప్రశాంత్ విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టు మృతదేహాలను చూపించడం లేదని వారి బంధువులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. మృతదేహాలకు నిబంధనలు ప్రకారం పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత అన్ని పూర్తిచేస్తే అనంతరం మృతదేహాలను వారి బంధువులకు అప్పగిస్తామన్నారు. కాగా కింటుకూరు ఎన్ కౌంటర్ కు సంబంధించి పోలీసు అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో పోలీస్ పార్టీలు కుంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈనెల 18వ తేదీ ఉదయం సుమారు 7 గంటలకు అకస్మాత్తుగా మావోయిస్టు మావోయిస్టులు పోలీస్ పార్టీలపై కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు వెంటనే పోలీసులు వారి ఆత్మ రక్షణ కోసం ఎదురు కాల్పులు జరపగా ఈ ఘటనల్లో సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మహిళలు ఒక పురుషుడు మృతి చెందినట్లు తెలిపారు. చనిపోయిన మావోయిస్టు మృతదేహాలను గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్, వెంకట రవి చైతన్య ఎలియస్ అరుణ, మరొకరు అంజుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎన్ కౌంటర్ లో మృతి చెందిన గాజర్ల రవిపై అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో సుమారు 150 కేసులు ఉన్నాయని, 25 లక్షలు ఉందన్నారు అలాగే అరుణపై మరో 150 కేసులు 25 లక్షలు అవార్డు, అంజుపై 22 కు పైగా కేసులు లక్ష రూపాయలు రివార్డు ఇమ్మన్నారు సంఘటనా స్థలంలో మూడు ఎకె 47 తుపాకులు, కిట్ బ్యాగులు, నగదు, మావోయిస్టు విప్లవ సాహిత్యం, ఆలివ్ గ్రీన్ దుస్తులు సామాగ్రి లభ్యమైనట్లు పోలీసులు ప్రకటించారు. ఇటీవల కాలంలో ముగ్గురు మావోయిస్టులు వై.రామవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీ ప్రాంతంలో అలాగే కాటవరం కాకులమామిడి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పులు సంఘటన నుండి తప్పించుకున్నారని పోలీసులు తెలిపారు. ఇంకా ఇతర హింసాత్మక సంఘటనలలోనూ మావోయిస్టు నేతలు పాల్గొన్నారని, అరకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే హత్య కేసుల్లోనూ, అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మందుపాతర పేలుడు, బలిమెల ఘటన మరో ఐఈడి పేలుడు సంఘటనల్లో వారు పాల్గొన్నట్లు సమాచారం ఉందన్నారు. కింటుకూరు ఎదురు కాల్పులు సంఘటనపై రంపచోడవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 65/2025 కేసు నమోదు చేయడం జరిగిందని, ఎవరైనా మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోవాలని అనుకుంటే అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు అందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటన విడుదల చేశారు.

# జిల్లాలో 332 స్వయం సహాయక సంఘాల మహిళలు రెడ్‌క్రాస్ సొసైటీ జీవిత సభ్యత్వం

**–రెడ్ క్రాస్ సొసైటీ కి రూ.5,44,450 చెక్కు అందచేత**

**–కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 332 మంది డ్వాక్రా మహిళలు జీవిత సభ్యత్వం తీసుకోవడం ఎందరికో స్ఫూర్తి కలిగిస్తోందని జిల్లా కలెక్టర్ పిప్రశాంతి పేర్కొన్నారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్డీఏ పిడి ఎన్‌వివి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో రూ.5,44,450 ల చెక్ ను కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా గన్ని మహాలక్ష్మికి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇందు కోసం అన్ని వర్గాల ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేసే విధంగా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలో 18 మండలాల సమాఖ్యల ద్వారా గ్రామ సంఘాల మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 332 స్వయం సహాయక సంఘాల మహిళలు (డ్వాక్రా సంఘాల సభ్యులు) రూ.3 , 65, 200 /– లు జీవిత సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా పలు అభివృద్ధి పనులను, చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వాటిని మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంలో సభ్యులు కీలకం అన్నారు.అదే సమయంలో రెడ్‌క్రాస్ కార్యకలాపాల్లో తమ వంతుగా రూ.1,79,250లు ఆర్థిక సహాయం అందచేశారనీ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు,వివిధ రంగాల్లో ఉన్న వారిని, విద్యా సంస్థలను, విద్యార్థులను సభ్యత్వం తీసుకోవడం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈసందర్భంలో డిఆర్డీఏ పిడి ఎన్‌వివిఎస్ మూర్తి , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా గన్ని మహాలక్ష్మి , అదనపు పిడి వై.సత్యం నాయుడు, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ పిరాంబాబులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాభివృద్ధిపై నిరుద్యోగులకుశిక్షణ తరగతులు

**– వికాస పిడి లచ్చారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్** : వికాస ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుండి డి.డి.యు.జి.కె.వై. సెంటర్ వాకలపూడి, కాకినాడ నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు వికాసా పిడి లచ్చారావ్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు ఎస్.ఎస్.సి. ఇంటర్, డిగ్రీ,ఐ.టి.ఐ, డిప్లొమో ఉత్తీర్ణులైన 18 నుండి 30సం.లలోపు పురుష అభ్యర్థులు అర్హులు, వీరికి వృత్తి నైపుణ్యం పై టు వీలర్ టెక్నిషియన్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలలు.ఈ శిక్షణా సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫారమ్, స్టడీమెటీరియల్ అందించబడును. అంతేకాకపై కోర్సులతోపాటు అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్లో శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం కల్పించడంతోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ 24 తేదీలోపు 8328483297, 8978475164 సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ఎవరికి ఎటువంటి రూపాయి చెల్లించవలసిన పనిలేదని, డైరెక్టుగా వికాస కార్యాలయానికి వచ్చి తమ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు తెలియజేశారు.

# సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు ఇవ్వాలి : ఎంపీపీ కార్చెర్ల




-వాడిగా వేడిగా పెరవలి మండల సర్వసభ్య సమావేశం
-ప్రోటోకాల్ విషయంలో ఎంపీడీవో బాధ్యత తీసుకోవాలి
-గత సమావేశాల మినిట్స్ బుక్కు మిస్ అవటంపై ఎంపీపీ కార్చర్ల ఆగ్రహం

**పెరవలి,మేజర్‌న్యూస్** : మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి సగంమంది అధికారులు పైగా హాజరు కాకపోవటం పై తీవ్ర ఆగ్రహావేషాలు వ్యక్తం చేసిన ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో పద్మజను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం సర్వసభ్య సమావేశం జూన్ 19 వ తేదీ గురువారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్అధ్యక్షత వహించినఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ సభకు హాజరు కాకపోవటంతో వారికి నోటీసులు ఇవ్వాలని సభ్యులతోపాటు ఎంపీపీ కార్చెర్ల కోరారు. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపిటీసీలు తమ తమ గ్రామాల్లోని సమస్యలను ఏకరూపెట్టడంతో పాటు నిర్లక్ష్యంగా పనిచేస్తున్న సంబంధిత అధికారులను నిలదీశారు. గత సమావేశాలలో తాము లేవనెత్తిన సమస్యలను ఎంతవరకు పరిష్కరించారో చెప్పాలని ఖండవల్లి ఎంపిటిసిలు పల్లేటి రవి, బొక్కే వెంకటేశ్వర్లు, నక్క పాలేశ్వరరావ్,లు డిమాండ్ చేశారు. దానికి అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడం గత సమావేశాల మినిట్స్ బుక్కు పోయిందనటం తో వారు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పథకాల గురించి సమగ్ర వివరాలతో కూడిన పత్రాలను సభ్యులందరికీ ఇవ్వడం ద్వారా వాటిపై అవగాహన కల్పించవచ్చునని గత సమావేశాల్లోనే కోరానని ఈ సమావేశాలకు వాటిని ఆచరించలేదని ఇకముందు అయినా అధికారులు తాము చేసే కార్యక్రమాలు వివరాలు సభ్యులకు తెలియజేయాలని ఆయన కోరారు. గత సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై రాసిన మినిట్స్ బుక్కు మిస్ అవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయంపై సభ్యులు లేవనెత్తిన అంశంలో మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయంలో ఎంపీడీవో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వట్లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు తమ గ్రామంలోని అంగన్వాడీలకు ప్రహరీ గోడలు నిర్మించాలని అంగన్వాడీల్లో నిర్మించిన ఇంకుడు గుంతలను సిడిపిఓ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. మల్లేశ్వరం ఎంపిటిసి కోటిపల్లి దేవికా రాణి తమ గ్రామంలో ఎస్సీ ఏరియాలో మంజూరైన డ్రైనేజీ నిధులు మరిగిపోకుండా చూడాలన్నారు. మల్లేశ్వరం ఉన్నత పాఠశాలకు ఆటస్థలం కేటాయించాలన్నారు. మల్లేశ్వరం గ్రామంలో ప్రజలకు డ్రైనేజ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కానూరు అగ్రహారం ఎంపీటీసీ హరిదాసు సుబ్బారావు తమ గ్రామంలో పశువుల నీటి కోసం మంత్రి దుర్గేష్ మంజూరు చేసిన నీటి తొట్టెను సత్వరమే నిర్మించి పశువులకు త్రాగు నీరు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఖండవల్లి ఎంపీటీసీ పల్లేటి రవి మాట్లాడుతూ వడలి ముక్కామల రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడం వల్ల రోడ్డు కుచించక పోవటమే కాకుండా ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురవుతున్నారని ఎనఆర్జీఎస్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని కోరారు. వైస్ ఎంపీపీ వేండ్ర శ్రీనివాసు మాట్లాడుతూ కొద్దిమంది ధాన్యం రైతులకు ఇప్పటివరకు సొమ్ములు జమ అవ్వలేదని దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. రైతులకు మినుములు పెసలు వంటి చిరుధాన్యాలు టార్పోలిన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, ఎంపీడీవో పద్మజ, ఎమ్మార్వో కే.నిరంజన్,ఈఓఆర్డి సిహెచ్ వెంకటరమణ, జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజనికిచ్చు,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడా విజేతలకు జేకే సిటీ ఆధ్వర్యంలో రన్నర్స్, విన్నర్స్ కు నగదు బహుమతులు




**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండలంలోని కుమ్మూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలలో విన్నర్స్‌గా చింతూరుకు చెందిన యుఎఫ్‌సి టీం విజయం సాధించగా రన్నర్స్‌గా కూనవరం మండలం చిన్న ఆర్కూర్ రన్నర్స్‌గా నిలిచింది. ఈ క్రికెట్ క్రీడల్లో మొత్తం 80 టీములు పాల్గొన్నాయి. అంతిమ ఫైనల్‌లో చింతూరు పెదర్కూర్ పోటీలో తలపడగా చింతూరు విన్నర్స్ గా నిలిచింది. విన్నర్స్ యుఎఫ్‌సి టీంకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జేకేసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ 70 వేల రూపాయలను అందజేశారు. రన్నర్స్ టీం చినార్కూర్ వారికి 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఇరు జట్ల మధ్య జరిగిన క్రీడా పోటీ అత్యంత ఆసక్తికరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా మానవ సంబంధాలు పెంపొందించేదిగా ఉంటాయన్నారు. యువకులందరూ క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని, దేశానికి వెన్నుముకగా నేటి యువత శక్తిదాయకంగా తయారు కావాలని కోరినారు.ఈ కార్యక్రమంలో కుమ్మూరు గ్రామ కమిటీ వారు రాము, హరి, శివ, బాబు, జంపు, దినేష్, కొరస భద్రయ్య, సోడి నారాయణ, సవలమ్ కన్నారావు, గ్రామ పెద్దలు అణిగి చంద్రయ్య, అనిగిచిన్నబి తదితరులు పాల్గొన్నారు.

# సీతపల్లి వాగులో మృతి చెందిన యువకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : సీతపల్లి వాగులో మృతి చెందిన యువకులకు చెందిన కుటుంబాలను రాజానగరం ఎతెలుగుదేశ లరామకృష్ణ పరామర్శించారు.ఈఘటనలో యువకుల మృతి అత్యంత బాధాకరమన్నారు. అన్ని విధాలుగా వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులు నుండి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున రెండు లక్షలు ఆర్థిక సహాయం అందజేసారు. కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సీతపల్లి వాగులో స్నానానికి దిగి పీతల రాకేష్ (21), మంచం శ్రీ హర్ష మృతి చెందిన ఘటనతో కోటి కేశవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నేడు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గారు హుటాహుటీన రంపచోడవరం ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లి పోస్ట్ మార్టం చేయించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించి వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ బుధవారం కోటికేశవరం గ్రామానికి చెందిన కొద్ది మంది యువకులు సీతపల్లి వాగు వద్దకు వెళ్లారన్నారు. అక్కడ వాగులో స్నానం చేయుచుండగా ఇద్దరు యువకులు గల్లంతై మృతి చెందడం బాధాకరమన్నారు.. రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సమయంలో వారి కుటుంబసభ్యులకు అండగా ఉండేందుకు ఎమ్మెల్యే సొంత నిధులు నుండి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 2 లక్షలు రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి - డా.చప్పిడి

**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గుర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ఠ అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని, ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా




పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని, అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెళ్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు. క్లబ్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్‌లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు మరియు నొప్పులు మరియు అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని, పారిశుధ్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డిసిటి అలై కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సిహెచ్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆంధ్రా విజయవంతంలో సమన్వయం కీలకం

-కలెక్టర్ ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : యోగా ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో, సమన్వయం చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ లతో యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడంపై గత 30 రోజులుగా చేపడుతున్న ప్రక్రియ చివరి దశకు చేరుకోవడం, రానున్న రెండు రోజులు మరింత సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడం పై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో యోగా ఆంధ్రా సాధన కార్యక్రమం లో 7,71,000 మందిని భాగస్వామ్యం చెయ్యాలని లక్ష్యం నిర్దేశించగా 8,61,979 మంది వారి పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 4,400 మంది యోగాశిక్షకులుగా పేర్లు నమోదు చేసుకోవలసి ఉండగా 5,567 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా, నియోజక వర్గం, మండల, గ్రామ, సచివాలయాల పరిధిలో వేడుకగా యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం కోసం ప్రత్యేక అధికారులు, ఇతర క్షేత్ర స్థాయి అధికారులను, అన్నీ ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలను సిద్ధం చేశామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, సిపిఓ జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ, ఆయుష్ వైద్యులు డా. కె.సిహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి.కేజియా, డివిజనల్ అభివృద్ధి అధికారులు. పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో సికిల్‌సెల్ డే అవగాహన కార్యక్రమం







**కాకినాడ, మేజర్‌న్యూస్** : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో జూన్ 19 ప్రపంచ సికిల్‌సెల్ డే సందర్భంగా తమ కళాశాల విద్యార్థినులకు సూర్య గ్లోబల్ మరియు టీమ్ హాస్పిటల్స్ నుంచి డా॥ ఎ. శ్రీకాంత్ సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ తరచుగా సమాజంలో రక్తకొరత వలన అవస్థలు పడుతుండగా, సికిల్ సెల్ అనీమియా వంటి వంశపారంపర్య వ్యాధులు మరింత ఎక్కువ అవటం దానిమీద ప్రజలకు అవగాహన లేకపోవటం బాధాకరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా జూన్ 19న పలుకార్యక్రమాలని నిర్వహిస్తారని తెలిపారు. ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుందని వ్యాధి కారణాలు, లక్షణాలు తెలుసుకోవటం వలన నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం మరియు లైఫ్‌సైన్స్ విభాగం సంయుక్తంగా విద్యార్థినులకు వివిధ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించారని అన్నారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన సూర్యగ్లోబల్ మరియు టీమ్ హాస్పిటల్స్ కాకినాడ నుండి డా॥ ఎ.శ్రీకాంత్ మాట్లాడుతూ ఇది తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వస్తుందని, శరీరం హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయడాన్ని సూచించే జన్యువులో మార్పువల్ల సికిల్ సెల్ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. ఈ సమస్య వల్ల కొడవలి ఆకారాన్ని కలిగి వుండే ఎర్రరక్త కణాలు రక్తనాళాల్లో అడ్డంకులను ఏర్పరుస్తాయని తెలిపారు. అలాగే పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందచేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ముందుగా అవగాహన కల్పించటం వలన ప్రమాదకర పరిస్థితుల నుండి బయటవడవచ్చని తెలిపారు. పోటీలలో ప్రధమా బహుమతి సాధించిన కె.పాల్గుణ, ద్వితీయ బహుమతి సాధించిన కె.వీర సంజన ని అభినందించారు.
ఈ కార్యక్రమంలో సూర్యగ్లోబల్ మరియు టీమ్ హాస్పిటల్ ఆక్టివిటి మేనేజర్ కె.వీరేంద్ర, కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, కెమిస్ట్రీ విభాగాధిపతి యు.నాగవల్లి, లైఫ్ సైన్స్ విభాగాధిపతి కె.నవ్య, అధ్యాపకులు ఎ.సాయి ఝాన్సీ, ఎస్.భువనేశ్వరి దేవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# దత్త పీఠంలో అనఘా అష్టమి వైభవం

**– ఘనంగా అనఘా దత్త హోమం**



**అనపర్తి,మేజర్‌న్యూస్** : అనపర్తి గ్రామంలో అనునిత్యం భక్తులచే విశేష పూజలు అందుకుంటు పవిత్ర క్షేత్రంగా పేరొందిన ఔదుంబర దత్త పీఠం. ఈ ఔదంబర వృక్షం ఇండియాలో అనపర్తిలో మాత్రమే ఉండడం విశేషం. భూమి నుంచి మూడు కొమ్మలుగా ఈ చెట్టు ఇక్కడ రావడం జరిగింది. ఇక్కడ ప్రతి నెలా కృష్ణ పక్ష అష్టమి రోజున విశేష ఆధ్యాత్మిక మహోత్సవం జరగడం ఆనవాయితీగా మారింది. ఈ నెలలో కూడా అనఘా అష్టమి వ్రతం ఎంతో వైభవంగా, శ్రద్ధతో నిర్వహించారు. అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ వ్రతంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతున్నారు. పవిత్ర వేద మంత్రాల మధ్య “అనఘా దత్త రక్ష మంత్ర హోమం” ఘనంగా నిర్వహించబడింది. ఆధ్యాత్మిక ప్రకాశంతో నిండిపోయిన ఈ కార్యక్రమానికి అనపర్తి మరియు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని హోమియో వైద్య నిపుణుడు డాక్టర్ మల్లిడి సత్యనారాయణ రెడ్డి గురువు వారి ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వర్తిస్తున్నారు. భక్తుల మనసులకు శాంతిని, కుటుంబాలకు ఐశ్వర్యాన్ని అందించే ఈ పూజా కార్యక్రమం కళ్లకు కట్టినట్టు సాగింది. పూజ అనంతరం అన్నదానం కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించి, ఆధ్యాత్మికతతో పాటు ఆత్మసంతృప్తిని పొందారు.

# యోగాసన పోటీలలో రాష్ట్ర స్థాయిలో విజేతలను అభినందించిన కలెక్టర్ ప్రశాంతి




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగా ఆంధ్రా వివిధ ఆసనాలు విభాగంలో తూర్పు గోదావరి జిల్లా తరపున పాల్గొని విజేతలుగా నిలవడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన అవార్డులు, సర్టిఫికెట్ లను కలెక్టర్ చేతుల మీదుగా ఆయుష్ అధికారులు అందచేశారు. ఈ సందర్భంలో తూర్పు గోదావరి జిల్లా తరపున ప్రాతినిధ్యం నేపధ్యంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కి రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన మెమెంటో ను ఆయుష్ అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన తండ్రి కొడుకులు మరింత మందికి ప్రేరణ కల్పించడం జరిగిందన్నారు. గత 30 రోజులుగా జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న యోగా సాధన కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొనడం, యోగా అభ్యాస ప్రక్రియ చేపట్టం జరిగిందని తెలిపారు.1 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించిన యోగాంధ్ర యోగాసనా పోటీలలో తూర్పుగోదావరి జిల్లా తరపున రాజమహేంద్రవరానికి చెందిన యోగా గురువు కర్రి నాగ వెంకట శ్రీధర్ కుటుంబం జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందనీ తెలిపారు. జూన్ 16, 17, 18 తేదీల్లో విజయవాడ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో 35 సంవత్సరముల పైబడిన వారి విభాగంలో యోగ షార్ట్ ఫిలిం లో ద్వితీయ స్థానం, యోగ ఫోటోగ్రఫీ విభాగంలో తృతీయ స్థానం సాధించగా శ్రీధర్ కుమారుడు కార్తీక్ రామచంద్రా 10 నుంచి 18 సంవత్సరముల విభాగంలో యోగ ఫోటోగ్రఫీ విభాగంలో ప్రథమ స్థానం , షార్ట్ ఫిలిం విభాగంలో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిన వత్తిడికి దూరం చేయడం సాధ్యం అవుతుందని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, సిపిఓ జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ,ఆయుష్ వైద్యులు డా. కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కేజియ లు పాల్గొన్నారు.

## కష్టజీవులకు తోడుగా కలం సంబంధించిన యోధులు సూర్యారావు

**–కవి సమ్మేళనంలో మున్సిపల్ చైర్మన్ తులసీమంగ తాయారు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : కష్టజీవులకు తోడుగా తన కలాన్ని సందించిన యోధుడు యాసలపు సూర్యారావు అని పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారన్నారు. అభ్యుదయ కవి, రచయిత మాజీ మున్సిపల్ చైర్మన్, సిపిఎం నాయకులు సూర్యారావు 13వ వర్ధంతిని పురస్కరించుకొని జరుగుతున్న కవి సమ్మేళనం గురువారం సాయంత్రం సాహితిస్రవంతి జిల్లా అధ్యక్షులు జ్యోసుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మంగతాయారు హాజరై ప్రసంగించారు. మంచి వ్యక్తిగా, ఉద్యమకారుడిగా అయన అందరి మన్ననలు పొందారని అన్నారు. ప్రజలకోసం పనిచేసిన వ్యక్తిని ప్రజలు ఏనాటికి మరిచిపోరని అన్నారు. సాహితి స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నారా, యూటీఎఫ్ రాష్ట్ర పూర్వకార్యదర్శి ప్రభాకర్ వర్మ, కవి ఎస్ ఆర్ పృథ్వి, సాహితి స్రవంతి గౌరవధ్యక్షులు చల్లా విశ్వనాధం, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సాహితిస్రవంతి, యుటిఎఫ్, ప్రజానాట్యమండలి సంయుక్తంగా నిర్వహించారు. కవులు రచించిన కవితలతో సవ్వడి కవిత సంకలనాన్ని మున్సిపల్‌చెర్మన్‌మంగతాయారు ఆవిష్కరించారు కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు కృష్ణ, సత్యనారాయణ, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఇస్తుంది

**– ఎంపిడిఓ డి.శ్రీలలిత**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : యోగా శారీరక, మానసిక, అధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుందని, మనస్సుకు ప్రశాంతత కలుగజేస్తుందని ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీలలిత ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు నందు యోగాసన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా యోగాసన శిక్షణ నిపుణులచే పలు యోగాసనాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట రామకృష్ణ, టిడిపి నాయకులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), సింగన అరవింద్ కుమార్, ఆచంట గంగాధర్, రేలంగి బుజ్జి, కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి వెంకట్రావు, పేకేటి దొరబాబు, పడాల రాఘవ, దూసర్లపూడి యేసుబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, డిప్యూటి ఎంపిడిఓ త్సలికి దొరబాబు, విశ్రాంత ఎంపిడిఓ కె.సూర్యనారాయణ, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది మహేష్, సుధాకర్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ సురయ్య రెడ్డి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రాజ వొమ్మంగి కమ్మరి పేట జీపీఎస్ పాఠ శాలలో మధ్యాహ్నం భోజనం సన్న బియ్యం వంటకాన్ని స్థానిక ఎంఈఓ 2 సూర్య రెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించిన సన్న బియ్యం తో రుచికరమైన భోజనాన్ని తయారు చేసి పిల్లలు కు అందించాలని ఎంఈఓ అన్నారు. విద్యార్థులు రుచికరమైన భోజనాలు తిని చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**- ఆరోగ్య భద్రత కలిగిన సమాజం దిశగా ముందడుగు**

**- జిజిహెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి**

**కాకినాడ,మేజర్‌న్యూస్:**ప్రపంచ సికిల్‌సెల్‌దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిజి హెచ్ (ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి) ప్రాంగణంలో భారీ అవగాహన కార్యక్రమాలునిర్వహించబడ్డాయిఆర్.ఎమ్.సి. (రంగారాయ మెడికల్ కాలేజ్) పెథాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజ్యలక్ష్మి నేతృత్వంలో, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు, నర్సులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందితో కూడిన బృందం నగరంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలలో సికిల్ సెల్‌వ్యాధి పట్ల అవగాహన పెంచే నినాదాలతో ముందుకెళ్లారు. అలాగే, ఆసుపత్రిలో రోగుల కోసం ప్రత్యేక అవగాహన నిర్వహించారు.సికిల్ సెల్ అనేది జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి.ఇందులోరక్తహీనత(అనీమియా)తీవ్రమైన నొప్పులు అవయవాల పనితీరు ప్రభావితమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చిన్ననాటి నుంచి దీనిలక్షణాలు కనిపించవచ్చుని సమయానికి గుర్తించి, క్రమంగా చికిత్స అందితే అనేక సమస్యల నుంచి తప్పించుకోవచ్చు న్నారు. డాక్టర్ ఎస్.లావణ్య కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధలు ఎదురవుతాయ న్నారు. రక్త పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు ద్వారా తొందరగా గుర్తించి, సరైన చికిత్సతో బాధితులకు ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చు న్నారు.ఇందుకు అనుగుణంగా జిజిహెచ్‌లో అన్ని రకాల రక్తపరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ ఫ్రీ ఇండియాగా మార్చడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందనిఈసందర్భంగా వెల్లడించారు. రంగరాయ మెడికల్ కళాశాల పెథా లాజీ విభాగాధిపతి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం వల్ల చికిత్స ఆలస్యమవుతోందని, దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే సామూహిక అవగాహన కార్యక్రమాలే మార్గం" అన్నారు. ఇంటిగ్రేటెడ్ కంప్రెహెన్సివ్ హీమోగ్లోబినోపతి సర్వీసెస్ ద్వారా జిజిలో మూడు రకాల రక్త పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు.డిప్యూటీ సూపరింటేండెంట్, ఆర్థో పెడిక్ విభాగాధిపతి డాక్టర్ ఎమ్.పి.ఆర్.విఠల్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో ఆరోగ్యంపై చైతన్యం పెరగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తన కుటుంబంలో, సమాజంలో సికిల్ సెల్ వ్యాధిపై ఓ నాలుగు మాటలు చెప్పగలిగితే, దీని నివారణ దిశగా గొప్ప ముందడుగు అవుతుందన్నారు అవగాహన పెరిగి, ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే ఒక ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ఇది దోహదం చేస్తుందన్నదని తెలిపారు. సాధారణ పరిస్థితిలో మేనరికం, దగ్గర సంబందాల నేపథ్యంలో జరిగే వివాహాలు కారణంగా పుట్టబోయే సంతానంలోఈ వ్యాధి సంక్రమణ జరుగుతుందని దాని ద్వారా కీళ్ళ, ఎముకలు రుగ్మతల బారిన పడుతున్నారని తెలిపారు. గైనిక్ హెచ్‌వోడి అనురాగమయి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే పరీక్షలు నిర్వహించడం, ప్రజల్లో వ్యాధి మీద సమాచారాన్ని పెంచడం, వంశపారంపర్యంగా వ్యాపించే వ్యాధుల గురించి వివరణ ఇచ్చి, వివాహాల సమయంలో జాగ్రత్తలు చెప్పడం.,అవసరమైన మందులు, బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సౌకర్యాలు ఇవ్వడం, చిన్నప్పుడే గుర్తించి, త్వరితంగా చికిత్స మొదలుపెట్టడం ద్వారా నేడు సికిల్ సెల్ వ్యాధి నివారణ సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, పెడియా ట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాన్ విల్ సన్, పెథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్యూలా, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజేశ్వరి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శారద,డాక్టర్ శ్రీహరి బాబు, ఐసిహెచ్ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కుశ రాజు, నర్సింగ్ గ్రేడ్–1సూపరింటేండెంట్ ఎన్.సంధ్యారాణి,జిజిహెచ్‌నర్సింగ్‌కాలేజ్ ప్రిన్సిపాల్ ఆశాదేవి, ప్యాకల్టీ గంగా భవాని తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఈ నెల 21న జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**- 3 వేల మందితో జిల్లా స్థాయి కార్యక్రమం..**

**- యోగాంధ్ర కార్యక్రమానికి 10.38 లక్షల మంది రిజిస్ట్రేషన్**

**- జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన తో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాలు, మున్సిపాలిటీలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశంలో నిర్ణయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, జిల్లాలో ఏర్పాట్లు, యోగా ట్రైనర్స్‌కు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పంపిణీ, ఫేజ్–3 యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ దేశ ప్రధాని పాల్గొంటున్నారన్నారు. జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ పట్టణం నూకలమ్మ గుడి దగ్గర నుంచి మూడు లైట్లు జంక్షన్, దేవాదాయశాఖ కార్యాలయం వరకు 3 వేల మందితో నిర్వహించడం జరుగుతుందని అందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాపంగా వార్డు/ గ్రామ సచివాలయాలు పరిధిలో గుర్తించిన వేదికలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, సాధారణ ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి సుమారు10.38 లక్షల మంది పేర్లను నమోదు చేసుకున్నారన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లుకు, పాల్గొన్నావారికి సర్టిఫికెట్ అఫ్ ఎక్సలెన్స్, పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి మిగిలిన చివరి రెండు రోజులు సంబంధిత అధికారులు అందరు అప్రమత్తమత్తతో వ్యవహారించి విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయుష్ వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**- స్వామివారికి వెండి కిరీటం, కూలర్ బహుకరణ**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి గురువారం కళ్యాణం అష్టోత్తర పూజలకు ఏడువారాల నోము నోచుకునే భక్తులు పోటెత్తారు. కోస్టల్ బ్యాంక్ రావులపాలెం శాఖ, కోస్టల్ బ్యాంక్ రావులపాలెం వారు క్లస్టర్ హెడ్ ఉప్పులూరి హరిప్రియ, బ్రాంచ్ మేనేజర్ చి.బాలకృష్ణ, బ్రాంచ్ సిబ్బంది లోవ ప్రసాద్ స్వామివారికి 500 లీటర్ల సామర్థ్యం గల అధునాతన వాటర్ కూలర్స్‌ను విరాళంగా సమర్పించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన రాయపురెడ్డి ప్రవల్లిక, వారి కుటుంబ సభ్యులు 150 గ్రాముల వెండి కిరీటాన్ని స్వామివారికి విరాళంగా సమర్పించియున్నారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక మెయిన్ సెంటర్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఒక అనాధ వ్యక్తి చనిపోవడంతో విషయం తెలుసుకున్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. సొంతవారికి దహన సంస్కారాలు చేయడానికి నామోషీగా ఫీల్ అవుతాం వారిని పట్టించుకోకపోవడం లాంటివి జరుగుతున్న ఈ రోజులలో.. అనాధ శవాలను, మూగజీవాలను హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం అంత్యక్రియలు చేస్తూ మానవత్వాన్ని చాటుకున్న భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఎక్కడా ఎవరూ.. అనాధలుగా పోకూడదని సంకల్పంతో తనకు చేతనైన సాయం చేస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసిన మెయిన్ రోడ్ లో వ్యాపారస్తులు బాటసారులు పలువురు నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## పవన్ బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది

**- అడబాల ట్రస్ట్‌లో గాజు గ్లాస్ మిఠాయిలు పంపిణీ చేసిన అడబాల సత్యనారాయణ**



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కాకినాడ నగర శాఖ ఉపాధ్యక్షులు మరియు కాకినాడ జిల్లా దిశా కమిటీ మెంబరు అడబాల సత్యనారాయణ మహిళలకు జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసులు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ముఖ్య అతిథిగా రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఏడాది పాలనలో మచ్చలేని పరిపాలన ఉపముఖ్యమంత్రి కొణిదెలపవన్‌కళ్యాణ్‌అందించారని కొనియాడారు.

# కొత్తపేట నియోజకవర్గంలో 11 పంచాయతీ కార్యదర్శులు బదిలీలు




**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో** : ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తపేట నియోజకవర్గంకు సంబంధించి 11గ్రామపంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరిగాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 47 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఇందులో ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారు 26 మంది ఉండగా రిక్వెస్ట్ బదిలీలు 21జరిగాయి.ఇవేగాక మరికొన్ని వేరే జిల్లాల బదిలీలు కూడా కూడా జరిగాయి. కొద్ది నెలల క్రితం గ్రామపంచాయతీ గ్రేడ్-3,4 కార్యదర్శులతో పాటు సచివాలయ గ్రేడ్ 5కార్యదర్శిలకు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతులువచ్చాయి.ఆ సమయంలో గ్రేడులతో సంబంధం లేకుండా నియామకాలు జరిగాయి. అయితే తాజాగా పంచాయతీరాజ్ కమిషనర్ ఏ గ్రేడ్ కార్యదర్శి ఆ గ్రేడ్‌లోనే పనిచేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కూడా కొందరు బదిలీలు తప్పనిసరి అయ్యాయి. ఆలమూరు మండలంకు సంబంధించి పది నెలల క్రితం బదిలీపైవచ్చినచొప్పెల్ల గ్రేడ్-1పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి ఇప్పుడు రాజనగరం మండలం శ్రీకృష్ణపట్నం బదిలీపై వెళ్లారు. చెముడులంక కార్యదర్శి సిహెచ్ నవీన్ అక్కడ సమర్థవంతంగా పనిచేయలేకపోవడంతో కపిలేశ్వరపురం మండలం వెస్ట్ కండ్రిక బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుమ్మిలేరు కార్యదర్శి ఎన్.శ్రీ లలితను బదిలీ చేసారు. ఈమె గ్రేడ్ -3 కార్యదర్శి కావడం వల్ల చెముడులంక బదిలీ చేసి గుమ్మిలేరుకు రామచంద్రాపురం మండలం హాసనబాద(గ్రేడ్ 1)పనిచేస్తున్న కె.రాజేష్ కుమార్ (గ్రేడ్ 4)ను బదిలీ చేసారు. రావులపాలెం మండలం సంబంధించి ఇటీవల మృతి చెందిన రావులపాడు కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం స్థానంలో కొత్తపేటమండలం మోడేకుర్రు( గ్రేడ్3 )పంచాయతీలో పనిచేస్తున్న ఎస్‌రాజరాజేశ్వరి(గ్రేడ్2) నియమించారు.కొత్తపేట మండలంకు సంబంధించి వాడపాలెంలో పనిచేస్తున్న ఎం. శ్రీరామచంద్రమూర్తిని వానపల్లి బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న సిహెచ్ నరసింహారావును వానపల్లికి బదిలీ చేశారు. అలాగే మందపల్లి పంచాయతీకి ఐ పోలవరం మండలం పశువులంకలో పనిచేస్తున్న ఎంవెంకటరావును బదిలీ చేశారు.ఇక ఆత్రేయపురం మండలంకుసంబంధించిలొల్ల కార్యదర్శి జె.సాయిరామారెడ్డిని ర్యాలి గ్రామానికి బదిలీచేసి అక్కడపనిచేస్తున్న కె.ఎస్ఆర్ రామకృష్ణాచార్యల ను లొల్లకు బదిలీ చేశారు. అలాగే నార్కెడిమిల్లి గ్రేడ్ 3 పంచాయతీలో పనిచేస్తున్న జి శ్రీనివాసరావు గ్రేడ్ 4 కార్యదర్శిని కాట్రేనుకోన మండలం ఉప్పిడి గ్రామపంచాయతీకి బదిలీ చేశారు.

# విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం



**-మండల జనసేన అధ్యక్షుడు పేపర్ రవి**

**పెరవలి, మేజర్ న్యూస్** : విద్యార్థులకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నిలబడుతుంది అని పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా స్కూల్ పిల్లల బెల్ట్ ల మీద, బ్యాగ్ ల మీద బొమ్మలు వేసుకునే దుర్మార్గపు ప్రభుత్వం తమది కాదు అన్నారు. నారా లోకేష్ నాయకత్వం లో విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసే దిశగా అనేక సంస్కరణ లు చేపడుతుందని అన్నారు. పెరవలి గ్రామంలో జూన్ 19వ తేదీ గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులుకు కూటమి ప్రభుత్వం అందచేసిన సర్వేపల్లి రాదాకృష్ణన్ విద్యా కిట్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిప్పర రవి మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు, నిడదవోలు నియోజకవర్గ శాసన సభ్యులు కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి సుమారు 15 లక్షల రూపాయల మండల పరిషత్, జడ్పీ, పంచాయతీ నిధులతో స్థానిక నాయకుల సహకారం తో విద్యార్థులు కు నూతన బాత్ రూమ్ లను, వాటర్ ప్లాంట్ లను నిర్మించటం జరిగిందని అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కు నిరంతరం పరితపించే వ్యక్తి కందుల దుర్గేష్ అన్నారు. మండలం లో అన్ని పాఠశాల లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి గ్రామ సర్పంచ్ సీతమ్మాజోసెఫ్, ఎంపీటీసీ రాపాక ప్రమీల, కూటమి నాయకులు సలాది కృష్ణమూర్తి, మానికిరెడ్డి మురళి కృష్ణ, వీరవల్లి శ్రీను, బొడ్డు రామాంజనేయులు, నాగిరెడ్డి నాగేశ్వరావు, మారిశెట్టి రాంబాబు, స్కూల్ చైర్మన్ బొడ్డు నవత, ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి




**అమలాపురం,మేజర్‌న్యూస్** : నీటి కలుషితం మూలంగా సంక్రమించే అతిసార వ్యాధి నివారణ చర్యలలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం మున్సిపల్ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులు కీలక భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ జలవనరుల శాఖ, వైద్య ఆరోగ్యశాఖలతో సమా వేశం నిర్వహించి డయేరియా వ్యాధి వ్యాప్తికి గల కారణాలపై విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసార వ్యాధి మామూలుగా వైరస్ వల్ల వస్తుందని రెండు సంవ త్సరాల కంటే తక్కువ వయ స్సు కలిగిన పిల్ల లకు రోటా వైరస్ వల్ల సంక్రమిస్తుందన్నారు. మునిసిపల్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు త్రాగునీటి పైప్లైన్ లీకేజీలపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో నీటి కాలుష్యం వల్ల అతిసారవ్యాధి ప్రభలేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. నిత్యం పైప్లైన్ లీకేజీ అంశాలపై దృష్టి పెట్టి నీటి కాలుష్యం మూ లంగా సంక్రమించే వ్యాధులకు కీటక జనిత వ్యాధుల నియం త్రణకు పాటుపడాలన్నారు. అమలాపురం రాజోలు ముమ్మిడివరం, పి గన్నవరం నియోజకవర్గాలలో అక్కడ క్కడ అతిసార వ్యాధి కేసులు నమోదవుతున్నాయని ఈ వ్యాధి వ్యాప్తిక గల కారణా లను అన్వేషించడంతో పాటు గా వీటి నివారణ చర్యల ను అందరి సమన్వయంతో బలోపేతం చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ ఇంజనీర్లు నిత్యం త్రాగునీటి నాణ్యత పరీక్షలతోపాటు వేసవి త్రాగునీటి నిల్వల చెరువులకు ప్రవహించే నీటి నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి వ్యత్యాసాలు ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పైపుల లీకేజీ పై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు అరిక ట్టాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వర్షాకాలం ప్రారంభంలో ప్రబలిన అతిసార కేసుల నమోదుపై ఆయన వైద్యా ధికారుల ద్వారా సమీక్షించారు. కొన్ని మండలాలలో పైప్ లైన్లు లీకేజ్ కి సంబంధించి ఫిర్యా దులు అందుతున్నాయని జూలై రెండు లోపు అన్ని లీకేజీలను అరికట్టి నివేదిక రూపొందించి సమర్పించాల న్నారు ఇకపై అతిసార వ్యాధి కేసులు నమోదు కాకుండా నీటి కాలుష్య నివారణ చర్య లు ఎక్కడి కక్కడ ఉద్యమ రూపంలో చేపట్టాలని ఆదేశిం చారు జిల్లా పంచాయతీ అధికారులు తమ పరిధిలోని 950 ఓవర్ హెడ్ ట్యాంకులు పక్షం రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా బ్లీచింగ్ తో శుభ్ర పరచాలని ఆదేశిం చారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ల వద్ద నీటి కలుషితం ద్వారా సంక్రమించే వ్యాధులు కీటక జనిత వ్యాధులు నియంత్రణ కొరకు పరిశుభ్రత కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సి.హెచ్.ఎన్.వి.కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ పి.రామకృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎం అండ్ హెచ్ఓ ఎం.దుర్గారావు దొర, డిఐఓ బి.వి.వి. సత్యనారాయ ణ, అదనపు డిఎం అండ్ హెచ్ఓ సిహెచ్.వి.వరలక్ష్మి, డిపిఓ శాంత లక్ష్మి, డీఈవో షేక్ అలీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో 6వ తరగతి ప్రశేశాలకు ఆన్‌లైన్ ధరఖాస్తులు ఆహ్వానం




**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం జవహర్ నవోదయలో విద్యాలయలో 2026-27, 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఒక ప్రకటనలో తెలిపింది.దీనికి సంబంధించిన ధరఖాస్తుల 5-6-2025 నుండి 29-7-2025 వరకు https://cbseitms.rcil.gov.in/nvs/Index/Registrationఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ నందు సంప్రదించాలి.

## అంగన్వాడి చిన్నారుల మధ్య రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుక



**పెరవలి, మేజర్ న్యూస్** : పెరవలి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుద్ధన లక్ష్మణ రావు ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీ గురువారం ముక్కామల అంబేద్కర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ నందు రాహుల్ గాంధీ జన్మదినం చిన్నారుల మధ్య ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు, పెన్సిల్లు, బిస్కెట్ ప్యాకెట్లు, కనికలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు అరిగెల అరుణ కుమారి. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ పెచ్చేటి కోటేశ్వరరావు రావు మరియు మండల వైస్ ప్రెసిడెంట్ మాక నాగ ఆంజనేయులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లుపై అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : ఈ నెల 21న (శనివారం) జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గల సచివాలయానికి 9 వెన్యూలు ఏర్పాటుచేసి అన్ని గ్రామాలలో దాదాపు 750 వెన్యూలు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు సంబంధించిన ఎండిఓ లు, ఎమ్మార్వోలు, ఎంఈఓ లు, ఎంఎస్ ఓ లు, ఏపీవోలు, వెలుగు ఏపీ ఎం లు అన్ని విభాగాల అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూప్రజల అందరికీ ఆరోగ్యం కోసం యోగా అని.. ప్రతిరోజూ అందరూ చేయాలని పిలుపిచ్చారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొనాలని అన్నారు. పార్టీలను పక్కన పెట్టి.. అందరూ పాల్గొనాలని.. శవ రాజకీయాలు చేయవద్దని.. ప్రతిపక్షాలను కోరుతూ యోగా అందరూ చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ కుమార్, కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.